ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -353 పేజీలు - 08 వెల - 06/-
శనివారం 29 మార్చి 2025

# ఆగ్నేయాసియాను వణికించిన భూకంపం



మిగతా 2లో

## మయన్మార్ లో 182కి పెరిగిన మృతుల సంఖ్య

### భారత్‌లోనూ పలుచోట్ల భూ ప్రకంపనలు

మేఘాలయాలో రిక్టర్ స్కేల్‌పై 4.4 గా నమోదు

ఢిల్లీ, కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అసాం, పాట్నాలోనూ ఎఫెక్ట్

మయన్మార్, థాయ్‌లాండ్ దేశాల్లో శుక్రవారం భారీ భూకంపాలు సంభవించించాయి. నిమిషాల వ్యవధిలో రెండు సార్లు వచ్చిన భూకంపానికి ఆ దేశాలు చిగురుటాకులా వణికిపోయాయి. ముందుగా మయన్మార్‌లో తొలి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.7గా నమోదైంది. ఆ తర్వాత రెండో భూకంప తీవ్రత 6.4గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్‌లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు ఎత్తైన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది

- మయన్మార్ లో 7.7 తీవ్రతతో భూకంపం
- మయన్మార్ లో ఒక్కరోజే మూడు వరుస భూకంపాలు
- మయన్మార్, థాయ్‌లాండ్‌లో మృత్యుఘోష
- భారీ భూకంపంతో శిథిలమైన బ్యాంకాక్
- కండ్లముందే కుప్పకూలిన వేలాది భవనాలు
- క్షణాల వ్యవధిలో రెండుసార్లు కంపనాలు
- శిథిలాలుగా మారిన పలు పట్టణాలు.. గ్రామాలు
- మయన్మార్‌లో 7.7, థాయ్‌లో7.4 నమోదు
- ప్రాణ భయంతో పరుగులుతీసిన జనం
- శిథిలాల చిక్కుకుపోయిన వేలాది మంది
- ఆర్తనాథాలు, మృతదేహాలతో బీతావహంగా సిటీ
- మృతుల సంఖ్య వేలల్లో ఉంటుందని ఆందోళనలు
- థాయ్‌లాండ్‌లో కూలిన ప్రసిద్ధ బౌద్ధారామాలు
- మాండేలాలో కూలిపోయిన చారిత్రాత్మక వంతెన
- విమాన, మెట్రో, రైలు, బస్సు సర్వీసులన్నీ నిలిపివేత
- థాయ్?లాండ్‌లో అత్యవసర పరిస్థితి విధింపు
- సహాయక కార్యక్రమాల్లోకి దిగిన ఆర్మీ సిబ్బంది

## వచ్చే ఖరీఫ్ నాటికి ధాన్యం కొనుగోళ్లు

- మంత్రి నాదెండ్ల మనోహర్
- సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం
- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష



విజయవాడమార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): – విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. మిగతాది 2లో...

## ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి

### మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

- యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందన్న చంద్రబాబు
- కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్య
- అందరం కృషి చేస్తే ఇండియా నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందన్న బాబు



చెన్నై,మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): – కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుందని చెప్పారు. యావత్ ప్రపంచం ఇప్పుడు భారత్ వైపే చూస్తోందని అన్నారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. ఎన్నో రకాల ఆన్ లైన్ కోర్సులు కూడా అందిస్తోందని చెప్పారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ లలో 80 శాతం సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకుందని చెప్పారు.

మిగతా 2లో

## ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'

- ఇక ఉల్లాసంగా, ఉత్సాహంగా విద్య...
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు
- 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు వర్తింపు
- విద్యార్థులపై విద్య భారం తగ్గించడమే లక్ష్యం
- నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు



2లో

## పాలమూరుకు జాతీయ హొదా ఇవ్వడం కుదరదు

: స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హొదా కల్పించాలని కోరిన టీజీ ప్రభుత్వం

కృష్ణా నది జలాలపై ఏపీ, తెలంగాణ మధ్య వివాదం

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను వెనక్కి పంపించామన్న కేంద్ర జల్ శక్తి శాఖ



2లో

## ఏపీలో 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం

- 47 ఏఎంసీ చైర్మన్ పదవుల్లో 2 బీజేపీ, 8 జనసేన, 37 టీడీపీ నేతలకు
- త్వరలోనే మిగతా మార్కెట్ కమిటీల చైర్మన్ల ప్రకటన

విజయవాడమార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): – ఏపీలో 47 మార్కెట్ కమిటీల(ఏఎంసీ)కు ఛైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. మొత్తం సభ్యులతో కలిసి 705 నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 37 టీడీపీ, 8 జనసేన, 2 బీజేపీ నేతలకు దక్కాయి. త్వరలోనే మిగతా మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటించనున్నారు. కాగా, అభ్యర్థుల ఎంపిక కోసం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం గమనార్హం.

## కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా గెలిచారన్న జగన్
- ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకంజ వేయలేదని కితాబు
- ఈ విజయాలతో పార్టీకి మరింత ఉత్తేజం వచ్చిందని వెల్లడి



విజయవాడమార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): – రాష్ట్రంలో వివిధ చోట్ల జరిగిన స్థానిక సంస్తల ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థులు వీరోచితంగా పోరాడి గెలిచారంటూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా, చంద్రబాబు అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా... కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని, జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా వైసీపీ కార్యకర్తలు వెనుకంజ వేయలేదని కొనియాడారు.

మిగతాది 2లో...

# ఆగ్నేయాసియాను వణికించిన భూకంపం

(మొదటి పేజి తరువాయి)

ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మాండలేలోని ఐకానిక్ అవా వంతెన కుప్ప కూలింది. ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. కాగా, కూలిన భవనాలు, ఇళ్లలో వేలాది మంది చిక్కుకున్నారు.. మయన్మార్‌లో విమాన, రైలు సర్వీసులన్నీ నిలిపివేశారు. సహాయక కార్యక్రమాల కోసం సైన్యాన్ని రంగంలోకి దింపారు. భూకంప సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని అంతర్జాతీయ సమాజాన్ని ఆ దేశ అధినేతలు కోరారు.మయన్మార్ భూకంప తీవ్రత భారీగా ఉంది. వరుస భూకంపాల వల్ల ఆ దేశంలోని పలు చోట్ల భవనాలు కుప్పకూలాయి. ఓ భవనంలో 43 మంది గల్లంతు అయినట్లు సమాచారం. అలాగే భారీ స్థాయిలో ఆస్తి నష్టం వాటిల్లిందని తెలుస్తోంది. భూకంపం ధాటికి మండాలేలోని చారిత్రక అవా బ్రిడ్జ్ కూడా కుప్పకూలింది. మయన్మార్ వాయువ్య ప్రాంతంలో భూకంప కేంద్రం గుర్తించారు.

మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంపం ధాటికి ఎత్తైన భవనాలు పేకమేడల్లా కుప్పకూలిపోయాయి. ఈ ఘటనలో అనేక మంది గల్లంతైనట్లు తెలిసింది. ఈ భూకంపంతో థాయ్‌లాండ్‌లో ఆదేశ ప్రధాని ఎమర్జెన్సీ ప్రకటించారు. దీంతో బ్యాంకాక్‌లోని భవనాలను ఖాళీ చేయిస్తున్నారు అధికారులు. మెట్రో, రైల్వేతో పాటు విమాన సర్వీసులను వెంటనే నిలిపివేశారు. అలాగే ఇక్కడ ఉన్న అనేక సుప్రసిద్ధ బౌద్ధరామాలు కూడా కుప్పకూలాయి.. ఆ దేశంలో భారీగా ప్రాణం నష్టం జరిగిందని అధికారుల అంటున్నారు.

## భారత్‌లోనూ..

దేశ రాజధాని ఢిల్లీ-ఎన్సీఆర్, కోల్‌కతాతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో స్వల్ప స్థాయిలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఢిల్లీ, ఘాజియాబాద్, నోయిడా, మేఘాలయా, కోల్‌కతా, మణిపూర్‌లోని ఇంఫాల్‌లో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. మేఘాలయా ఈస్ట్ గారోహిల్స్‌లో 4.4 తీవ్రతతో భూమి కంపించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతోందో అన్న టెన్షన్‌తో ఇళ్లు, కార్యాలయాల నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు.

మరోవైపు చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. అలాగే భూకంప తీవ్రత బంగ్లాదేశ్ ను తాకింది..

మయన్మార్ లో ఇవాళ 7.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం విలయం సృష్టించింది. భారీ భవనాలు సైతం నేలమట్టం అయ్యాయి. మయన్మార్ లో పలు చోట్ల రోడ్లు బీటలు వారాయి. ఒక్కరోజులోనే మూడు వరుస భూకంపాలు ఈ చిన్న దేశాన్ని వణికించాయి. మయన్మార్ లో భూకంపం కారణంగా ఇప్పటివరకు 182 మంది మృతి చెందారు. భవనాల శిథిలాల్లో చిక్కుకుని 370 మంది గాయపడ్డారు. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయి పరిస్థితుల దృష్ట్యా మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

అటు, థాయిలాండ్, బంగ్లాదేశ్ లోనూ నేడు భూకంపాలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై వీటి తీవ్రత 7.3గా నమోదైంది.

# ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'

(మొదటి పేజి తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థులపై పాఠశాల విద్య భారాన్ని తగ్గించేందుకు, వారిలో నైపుణ్యాలను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త విధానాన్ని అమలు చేయనుంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ 'నో బ్యాగ్ డే' అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. బడి అంటే బరువైన పుస్తకాలతో నిండిన బ్యాగులు, పరీక్షల భయం అనే ముద్రను చెరిపేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని విద్యార్థులకు చదువును మరింత ఆనందదాయకంగా మార్చేందుకు, నైపుణ్యాలను వెలికితీసేందుకు 'నో బ్యాగ్ డే' కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహించనున్నారు.

పుస్తకాల భారం తగ్గించి ఆటపాటలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. 'నో బ్యాగ్ డే' రోజున విద్యార్థులకు సాంప్రదాయ తరగతులకు బదులుగా అనేక రకాల వినోదాత్మక, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసే ప్రయత్నం చేస్తారు.

నో బ్యాగ్ డే'లో విద్యార్థులకు వినోదం, విజ్ఞానం

క్విజ్ పోటీలు: విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించేందుకు, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వృత్తి విద్యా శిక్షణ: విద్యార్థులకు వివిధ వృత్తులపై అవగాహన కల్పించి, ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇస్తారు. సెమినార్లు, చర్చలు: సమకాలీన అంశాలపై నిపుణులతో సెమినార్లు నిర్వహించి, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తారు.

క్రీడా పోటీలు: విద్యార్థుల్లో శారీరక ధారుడ్యాన్ని పెంపొందించేందుకు వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తారు.

లలిత కళలు: డ్రాయింగ్, పెయింటింగ్, సంగీతం, నృత్యం వంటి లలిత కళల్లో విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీస్తారు.

మాక్ పార్లమెంట్: విద్యార్థులకు రాజకీయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు మాక్ పార్లమెంట్ నిర్వహిస్తారు.దీనిపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తిని పెంచేందుకే 'నో బ్యాగ్ డే' కార్యక్రమం. ఇది విద్యార్థులకు ఒక వినూత్న అనుభూతిని అందిస్తుంది. నైపుణ్యాధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వడమే మా లక్ష్యం. 'నో బ్యాగ్ డే' అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది విద్యావ్యవస్థలో ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరింత ఉత్సాహంగా, సంతోషంగా విద్యను అభ్యసిస్తారని ఆశిద్దాం" అని అన్నారు.

# వచ్చే ఖరీఫ్ నాటికి ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజి తరువాయి)

గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనికి గాను రూ.8,138 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ధాన్యం కొనుగోలును మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్ఎస్కేలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు 2025 మార్చి 31 వరకు గడువు ఉందని, ఇప్పటివరకు 98 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ చేయబడుతుందని తెలిపారు. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయబడుతుంది. ఈ పథకానికి సంబంధించిన సమస్యలు లేదా సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని సూచించారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, భద్రతను మెరుగుపరిచేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా గోడౌన్లలోని సరుకు నిల్వలను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు.విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కోసం హాస్టల్స్‌కు 1.14 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. తృణధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, త్వరలో చౌక ధరల దుకాణాల ద్వారా రాగులు, కొర్రలు, సజ్జలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎండీ మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్: జగన్

(మొదటి పేజి తరువాయి)

ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైసీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారని ప్రశంసించారు. "విలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైసీపీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. కష్టసమయంలో వీళ్లు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయపరుస్తూ విజయానికి బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు, జిల్లా అధ్యక్షులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందరినీ అభినందిస్తున్నాను. వైసీపీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నెముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్" అంటూ జగన్ పేర్కొన్నారు.

# వల్లభనేని వంశీకి వరుసగా రెండో షాక్

**సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో వంశీ బెయిల్ పిటిషన్ కొట్టివేత**

**ఐఓ, ప్రాసిక్యూషన్ జేడీలకు నోటీసులు జారీ చేసిన కోర్టు**

**కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారన్న కోర్టు**

అమరావతి,మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): -

:వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసిక్యూషన్ తరపు వాదనలను తాము పరిగణనలోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది.

# కేంద ప్రభుత్వ ఉద్యోగులకు 2 శాతం డీఏ పెంపు

**ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ**

**తాజా పెంపుతో 53 నుంచి 55 శాతానికి పెరిగిన డీఏ**

అమరావతి,మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): -

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్డీయే సర్కారు శుభవార్త చెప్పింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ 2 శాతం పెంచుతున్నట్టు నేడు వెల్లడించింది. ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఉద్యోగులకు డీఏ పెంచుతూ ఈ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. తాజా పెంపుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ 53 శాతం నుంచి 55 శాతానికి పెరిగింది. అటు, రూ.22,919 కోట్లతో పీఎల్ఐ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా దేశీయ ఎలక్ట్రానిక్స్ రంగానికి ఊతం లభించనుంది. ముఖ్యంగా నాన్ సెమీ కండక్టర్ ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు చేయూతనివ్వడమే ఈ కొత్త పథకం ముఖ్య ఉద్దేశం.ద

# పాలమూరుకు జాతీయ హెూదా ఇవ్వడం కుదరదు: స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

,మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): -

పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కృష్ణా నది జలాలపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదం కోర్టులో ఉందని... ఈ నేపథ్యంలో పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఇవ్వడం కుదరదని కేంద్ర జల్ శక్తి శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపించినట్టు లోక్ సభకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు జల్ శక్తి శాఖ లిఖిత పూర్వకంగా ఈ మేరకు సమాధానం ఇచ్చింది.

## కమెడియన్ కమ్రాకు ఊరట ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

చెన్నై,మార్చి28(ఆర్ఎన్ఎ): స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు శుక్రవారం మద్రాస్ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అంతర్‌రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతూ కమ్రా మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ సుందర్ మోహన్ ధర్మాసనం ఎదుట అత్యవసర విచారణ కోరుతూ కమ్రా తరపున న్యాయవాది వి. సురేష్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం రాత్రి ఈ-ఫైలింగ్ ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేయబడింది. నేడు విచారణ చేపట్టిన కోర్టు ఏప్రిల్ 7 వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసు రాజకీయ ప్రేరేపితమని, భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకునే యత్నమని పేర్కొన్నారు. తాను నిర్దోషినని, ఒక కళాకారుడిని వేధించడం, అడ్డుకోవడం లక్ష్యంగా పనికిరాని ఫిర్యాదుతో కేసులో ఇరికించారని కమ్రా పిటిషన్‌లో పేర్కొన్నారు. తన భద్రత, రానున్న ప్రభుత్వ సెలవుల ఆందోళనల దృష్ట్యా అంతర్‌రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతున్నట్లు తెలిపారు. ముంబయిలో పుట్టిపెరిగినప్పటికీ భద్రత కోసం 2021లో తన నివాసాన్ని తమిళనాడు విల్లుపురానికి మార్చుకున్నట్లు- తెలిపారు. 'నయాభారత్ ' అనే తన తాజా షోలో ఎవరినీ ముఖ్యంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండే పేరును పేర్కొనలేదని కోర్టుకు తెలిపారు. ఇప్పటికీ తనకు బెదిరింపులు వస్తున్నాయని అన్నారు.

# ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి

(మొదటి పేజి తరువాయి)

మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీలను స్థాపించడం దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు.1991లో తీసుకొచ్చిన సంస్కరణలతో భారత్ అభివృద్ధి బాట పట్టిందని చంద్రబాబు అన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని... ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని చెప్పారు. బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ను మాత్రమే మనకు వదిలేసి... మన దేశం నుంచి అంతా తీసుకుపోయారని అన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ మాత్రమే ఉండేవని... ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రైవేట్ సంస్థల ఎంట్రీ ఇవ్వడం ఒక గేమ్ ఛేంజర్ అని చెప్పారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలుస్తానని చెప్పినప్పుడు రాజకీయ నాయకులతో తనకు సంబంధం లేదని ఆయన చెప్పారని... ఆ తర్వాత ఆయనను ఒప్పించి అపాయింట్ మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కంపెనీ పెట్టాలని కోరానని చెప్పారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ కు తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల సీఈవోగా ఉన్నారని కొనియాడారు. మన దేశానికి ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని... మన దేశానికి మరో 40 ఏళ్ల వరకు ఆ సమస్య లేదని అన్నారు. అందరం కలిసి కృషి చేస్తే త్వరలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని చెప్పారు.ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని చంద్రబాబు తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందని అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని,ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది అని చెప్పారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి



బాట పట్టిందన్నారు. అందుకే దేశానికి మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదు అని సిఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెన్నైలో పర్యటిస్తున్నారు. శుక్రవారం మద్రాసు ఐఐటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025'లో పాల్గన్న ముఖ్యమంత్రి ... ఐఐటీ విద్యార్థులతో మాట్లాడారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ అని, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందని చెప్పారు. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. మనమంతా కఅషి చేస్తే త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని, మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు అని చంద్రబాబు ప్రసంగించారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని ప్రశంసించారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతవ ఎవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 35-40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారనీ, ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారని విమర్శించారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానన్నారు. 45 నిమిషాలు తనతో మాట్లాడారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరానన్నారు. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని సిఎం తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయులదేనని చెప్పారు. మరోవైపు సీఎం చంద్రబాబుకు మద్రాస్ ఐఐటీ-విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

# రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తాం

**- ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.**

**చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై పోలీసు చర్యలు తప్పవు.**

**ముకుమ్మడి దాడి, కిడ్నాప్ కేసులో 9 మంది పై కేసు నమోదు, ఆరుగురి అరెస్ట్.**

**మూడు ఆటోలు, మూడు సెల్ ఫోన్లో స్వాధీనం.**

**బాధితుని వివస్త్రున్ని చేసి కొట్టిన నిందితులు.**

**ప్రధాన నిందితుడు షేక్ సలీం ఏ కైంచి సలీం అరెస్టు కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు.**

**ఆలస్యంగా ఫిర్యాదుతో కేసు నమోదు, దర్యాప్తు.**





ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్) ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి రౌడీయిజాన్ని నిర్వహించకుండా ఉక్కు పదంతో అణచివేస్తామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. రౌడీయిజాన్ని నిర్వహిస్తే గాని, చట్టాన్ని చేతిలో తీసుకున్న వారిపై కఠిన పోలీసు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

ఎ1) షేక్ ఇజాస్ s/o షేక్ రోషన్, బంగారిగూడ,.
ఎ2) షేక్ సలీం ఏ కైంచి సలీం, బంగారిగూడ. (పరారీ)
ఎ3)షేక్ సోహెల్ ఏ పాడు, మసూద్ నగర్,
ఎ4) రాహేల్ (పరారీ)ఎ5) షేక్ ముజీబ్., ఏ ముజ్జు బంగారిగూడ.ఎ6) హసీబుల్లా ఏ లతీఫ్, ఖానాపూర్.
ఎ7) అమర్ ఛాఉస్, మహాలక్ష్మి వడ.ఎ8) సయ్యద్ జుబేర్, ఖానాపూర్.ఎ9) సలీం (పరారీ)

ఈనెల 26వ తారీఖున స్థానిక అదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు బంగారిగూడకు చెందిన బాధితుడు సయ్యద్ జహీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, విచారణ చేపట్టగా. జనవరి 8 2025 వ తారీఖునఅదిలాబాద్ వినాయక చౌక్ ప్రాంతం నందు బాధితున్ని ఎ1 షేక్ ఇజాజ్ అనే వ్యక్తి ఆటోలో కిడ్నాప్ చేసి ఎ2 షేక్ సలీం, ఇంటిలో బంధించి బాధితున్ని వివస్త్రున్ని చేసి 9 మంది నిందితులు కలిసి కొట్టడం జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారం అంతా వీడియోలలో చిత్రీకరించి సోషల్ మీడియాలలో పోస్టల్ చేసి బాధితుని అవమాన పరచడం జరిగింది అని తెలిపారు. బాధితుడు ఆలస్యంగా ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఉదాంతాన్ని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి వివరించారు. బాధితున్ని తీవ్రంగా బాధించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే చంపేస్తామంటూ బెదిరించిన వీరందరి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోల ఆధారంగా మరియు బాధ్యతలు ఫిర్యాదు మేరకు అవమానించిన కొట్టిన కిడ్నాప్ చేసిన వారందరిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వీరందరిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 84/25 తో అండర్ సెక్షన్ 126(2),127(2), 140(3) ,133,115(2),351(3) బి.ఎన్.ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయబడి దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక పనులు, చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వారందరిపై పోలీసు చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయబడతాయని తెలియజేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు %ూ%2 షేక్ సలీం ఏ కైంచి సలీం పై ఇదివరకే ఆదిలాబాద్ జిల్లా నందు మర్డర్ కేసు మరియు ఆమ్స్ కేసు నందు నిందితుడుగా ఉన్న విషయాన్ని తెలియజేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇతని అతి త్వరలో పట్టుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన

అమరావత్లి,మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్):ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే మెజార్టీ పదవుల్లో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను కూర్చోబెట్టిన ప్రభుత్వం.. మరో 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్లను ప్రకటించింది.. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి.. ఆ తర్వాత వారి పేర్లను ప్రకటించింది.. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ చైర్మెన్ల పదవుల్లో 37 టీడీపీ నేతలకు, 8 జనసేన పార్టీ నేతలకు, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల చైర్మెన్లను ప్రకటించనుంది తెలుగుదేశం పార్టీ.. ఇక, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ-లకు సంబంధించిన.. కమిటీలతో పాటు-.. కమిటీ- చైర్మన్గా ఎంపికైన నేతల పేర్లు.. వారు ఏ పార్టీకి చెందినవారు అనే విషయాన్ని జాబితాగా విడుదల చేశారు.

1 నరసుపల్లి వెంకటనాయుడు టీడీపీ
2 శ్రీమతి. కోడర్క కళావతి టీడీపీ
3 నర్సీపట్నం రుట్టాల శేఖర్ కుమార్ టీడీపీ
4 పలాస మూల శ్రీనివాసరావు టీడీపీ
5 రంపచోడవరం లోతా లక్ష్మణరావు టీడీపీ
6 సాలూరు ముట్యూరు సూర్య నారాయణ టీడీపీ
7 కొత్తవలస చొక్కాకుల మల్లా నాయుడు టీడీపీ
8 పశ్చిమ విశాఖపట్నం తోట శివ ప్రసాద్ టీడీపీ
9 పాలకొండ బిడ్డిక సంధ్యారాణి JSP
10 యలమంచిలి తట్ట లోవ కుమారి JSP
11 దెందులూరు గారెపాటి రామదాస్ టీడీపీ
12 ఏలూరు మామిళ్లపల్లి ప్రభు సారధి టీడీపీ
13 జగంపేట అడ్డాల భరత్ బాబు టీడీపీ
14 మండపేట చింతపల్లి రామకృష్ణ టీడీపీ
15 తణుకు కొండేటి శివ టీడీపీ
16 పిఠాపురం వాకాడ దేవిల్లి టిడిపి
17 కాకినాడ రూరల్ కరప ముద్రగడ రమేష్ టీడీపీ
18 గన్నవరం (ఎస్సీ) గన్నవరం వరుపుల పద్మ టీడీపీ
19 తాడేపల్లిగూడెం చాపల మంగ బాయి టీడీపీ
20 నరసాపురం ఎలమంచిలి భాస్కర్ టీడీపీ
21 గుడివాడ కావూరి ప్రసాద రావు టీడీపీ
22 బంటుమిల్లి వర్రి శ్రీనివాస్ రెడ్డి టీడీపీ
23 గుడ్లవల్లేరు కాగిత కృష్ణారావు టీడీపీ
24 పామర్రు జె.అర్జునరావు టీడీపీ
25 మంగళగిరి జవది ఖాన్ చంద్ JSP
26 నర్సరావుపేట పత్తిపాటి శ్రీకాంత్ టీడీపీ
27 కనికపాడు కొమ్మడి శేష రమేష్ కోటేశ్వరరావు టిడిపి
28 సత్తెనపల్లి కోట రామారావు JSP
29 గుంటూరు తోట లక్ష్మీ ప్రసన్న టీడీపీ
30 మొవ్వ దోనేల వెంకట రెడ్డి టీడీపీ
31 పిడుగురాళ్ల తీగల శ్రీనివాస్ రెడ్డి టీడీపీ
32 బత్తుల వెంకటేశ్వర రెడ్డి టీడీపీ
33 నందిగామ రజనీ
34 నగరి డాక్టర్ రజనీ JSP
35 పీలేరు చుక్కా రమేష్ టీడీపీ
36 యర్రగొండపాలెం జి. ఆనంద్ కుమార్ టిడిపి
37 కనిగిరి కలిముత్తు టీడీపీ
38 GD నెల్లూరు శ్రీమతి. జి. లక్ష్మీదేవి JSP
39 హిందూపూర్ యు. అశ్వత నారాయణ రెడ్డి టీడీపీ
40 కళ్యాణదుర్గం లక్ష్మి JSP
41 రాయదుర్గం బి. లక్ష్మీదేవి JSP
42 అనంతపురం అర్బన్ గుర్రం గారి వెంకట రవీంద్ర టీడీపీ
43 పెనుకొండ అంగల బాబు టీడీపీ
44 పుట్టపర్తి సుంకర లక్ష్మి టీడీపీ
45 కదిరి నాజా సాహెబ్ బి.జె.పి
46 పత్తికొండ నాజా సాహెబ్ BJP
47 ధర్మవరం కురివ మలీలమ్మ టీడీపీ

# ప్రతి పోలీస్ స్టేషన్ల నందు రిసెప్షన్ల పాత్ర కీలకమైనది

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

**బాధితుల ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారం అందించే దిశగా కృషి చేయాలి.**

**పోలీస్ స్టేషన్ల లలో బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి.**

**న్యాయంగా విచారణ జరిపి, దర్యాప్తు రిపోర్టు్న రిసెప్షన్ ల నందు పొందుపరచాలి**

**విలేజ్ పోలీస్ ఆఫీసర్ దర్యాప్తు నివేదికను సమర్పించేలా చూసుకోవాలి.**





**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్):-** ప్రతి పోలీస్ స్టేషన్ నందు రిసెప్షన్ సెంటర్ ల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న రిసెప్షనిస్టు లతో సమావేశం ఏర్పాటు చేసి, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. సిబ్బంది బాధితుల ఫిర్యాదులను స్వీకరించిన వెంటనే పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ వద్ద విలేజ్ పోలీస్ ఆఫీసర్ కు అప్పగించి సరైన దర్యాప్తును కొనసాగించి, అదేవిధంగా సంఘటనా స్థలంలో ఉన్న సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేసి వారి సంతకాలతో కూడిన రిపోర్టును రిసెప్షనిస్టు అందజేయాలని, ఒకవేళ రాజీ పొందితే రాజీ పత్రంపై ఇరు వర్గాల వారి సంతకాలు సాక్షుల సంతకాలతో కూడిన పత్రాలను నమోదు చేసుకొని ఉండాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో ఒక విలేజ్ పోలీస్ ఆఫీసర్ ఉండే విధంగా చూసుకుంటూ వారికి రిసెప్షన్ ఎంక్వైరీ ఫిర్యాదులను అందించి దర్యాప్తు నివేదికలను సరైన సమయంలో అందించే విధంగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. బాధితులే ఫిర్యాదును రాసే విధంగా చూసుకోవాలని తెలిపారు, ఏ గ్రామంలో కూడా పంచాయతీలు నిర్వహించకుండా పోలీసులు సరైన న్యాయం చేసే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. ఎంక్వయిరీ చేసిన అధికారి తన దర్యాప్తుతో పాటు సెల్ఫీ తో కూడిన ఛాయాచిత్రాన్ని రిపోర్టులో పొందుపరచాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదు ను ఆన్లైన్లో నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని తెలియజేశారు. నెలలో ప్రతి వారం సిఐ స్థాయి అధికారులు తమ పోలీస్ స్టేషన్ల నందు జరిగే రిసెప్షన్ వర్టికల్ పై ప్రత్యేక చొరవ తీసుకొని సమీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, డిసిఆర్బి సీఐ పాండేరావు, రిసెప్షనిస్టులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బివైడీ కార్ల సంస్థ రావడం ఆనందదాయకం

## బిఆర్ఎస్ కృషి వల్లనే సాధ్యమయ్యిందన్న కెటిఆర్



హైదరాబాద్ల్,మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్):

రాష్ట్రాని బీవైడీ కార్ల సంస్థ పెట్టుబడి రావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రానికి బీవైడీ సంస్థ వచ్చిందన్నారు. 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టు-బడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చు కున్నాయని చెప్పారు. బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా-ఈ రేసు ప్రత్యక్షఫలితమని వెల్లడించారు. బీవైడీ రాకకు ఏండ్ల తరబడి కష్టపడిన అందరికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు.'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు బీవైడీ సంస్థ వచ్చింది. నాడు బీఆర్ఎస్ చేసిన కృషి.. నేడు ఫలితించింది. దిగ్గజ కంపెనీ భారీ పెట్టు-బడితో యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఫార్ములా-ఈ రేసు నిర్వహణతో ప్రపంచం దృష్టిని తెలంగాణ ఆకర్షించింది. ప్రభుత్వాలు మంచి విధానాలు ప్రవేశపెడితే నీఛమైన రాజకీయాలను అధిగమించి మంచి ఫలితాలు వస్తాయి. తాము ప్రవేశపెట్టిన తెలంగాణ మొబిలిటీ- వ్యాలీ, ఈవీ విధానం వల్లే ఈ రోజు బీవైడీ తెలంగాణకు వచ్చింది. తెలంగాణ మొబిలిటీ- వ్యాలీ, ఈవీ పాలసీ భాగంగానే ఫార్ములా-ఈ రేస్ను నిర్వహించాం. తమ విధానాల వల్లే తెలంగాణకు ఇంత భారీ పెట్టు-బడి వచ్చింది. ఈ పెట్టు-బడి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు.' అంటూ కేటీ-ఆర్ టీ-÷-వట్ చేశారు.

-----------

# ఇక టూవీలర్దారులకు రెండు హెల్మెట్లు

## బండి కొనేప్పుడే అంటగట్టే ఆలోచన

న్యూఢిల్లీమార్చి 28 (రిపబ్లిక్ న్యూస్)

దేశంలో నిరంతరం రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు, వాహనదారుల ప్రాణాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కొన్ని మార్పులను కూడా తీసుకొస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కర్ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. దీని ప్రకారం ఇకపై దేశంలో టూవీలర్లను ఖచ్చితంగా ఐఎస్ఐ సర్టిఫికేషన్ కలిగిన రెండు హెల్మెంట్లతో కలిపి విక్రయించాలని పేర్కొన్నారు. ఇదే అమలులోకి వస్తే ద్విచక్రవాహం కొనే వ్యక్తులకు బండి డెలివరీతో పాటు- రెండు హెల్మెట్లు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందిజ కేంద్ర మంత్రి గడ్కరీ ఈ విషయాన్ని దిల్లీలో జరిగిన ఆటో సమ్మిట్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను దేశంలోని టూవీరల్స్ హెల్మెట్ తయారీదారుల అసోసియేషన్ స్వాగతించింది.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గడ్కరీ ఆదేశం కీలకమైనదిగా తెలుస్తోంది. దేశంలో చాలా కాలంగా ఎదుర్కొంటు-న్న రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించటానికి ఇది దోహదపడే చర్యగా ఆటో రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఐఎస్ఐ నాణ్యతా ప్రమాణాలు కలిగిన హెల్మెంట్లను వాహనదారులు ఉపయోగించేలా ఇది ప్రేరేపిస్తుందని హెల్మెట్ తయారీదారుల సంఘం అభిప్రాయపడింది.

# శనగరైతులకు కేంద్రం ఊరట

## దిగుమతులపై 10శాతం సుంకం విధింపు



న్యూఢిల్లీ,,మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్):

దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ పై ప్రభుత్వం 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024-25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

# ఎస్ఎల్బిసి వద్ద కొనసాగుతున్న సహాయకచర్యలు

## చనిపోయిన వారి ఆచూకీ కోసం నిరంతరంగా శ్రమ



నాగర్కర్నూల్ల్,మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్): నాగర్కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్-ఎల్బీసీ సొరంగంలో సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలపై అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు-, జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ జరుపుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు-, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు- వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో -ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్ను బయటకు తీసేందుకు, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీ-బీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో -ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు- తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు-, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్ను పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, జీఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, హైడ్రా అధికారి యజ్ఞ నారాయణ, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

## పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ,మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్): స్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

# డబ్బులు పెట్టి నీళ్లు కొంటున్నారు

## మహిళలు కంటనీరు పెడుతున్నారు :ఇంజనీర్లు రోడ్లు తవ్వేస్తున్నారు

**నీళ్ల ట్యాంకులు,త్రాగునీటి శుద్ధి కేంద్రాలు ఏమయ్యాయి? శుద్ధి చేసిన నీళ్లన్నీ ఎక్కడికి వెళ్తున్నాయి ?**

**25 ఏళ్ల నుండి లేని త్రాగునీటి సమస్య ఇప్పుడే ఎందుకు వస్తుంది? కలెక్టర్, మంత్రి జోక్యం చేసుకోవాలి.**

**కర్నూలు ప్రతినిధి మార్చి 28(రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నాల్గవ పోలీస్ స్టేషన్ సమీపం లో ఉన్న బాబా బృందావన్ నగర్ లో ఎన్నడూ కని విని ఎరగని రీతిలో త్రాగునీటి సమస్య ఏర్పడింది. రోజు డబ్బులు పెట్టి నీళ్లు కొంటున్నారు. నీళ్లు కొనలేని కొందరు మహిళలు వంట రూములో కంటనీరు పెడుతున్నారని కాలనీ ప్రతినిధులు జీ రామకృష్ణారెడ్డి, ఏ పరమేశ్వరయ్య,టి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీటి సమస్యతో బాబా బృందావన్ నగర్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఈరోజు ఉదయం కాలనీలో పర్యటించిన పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 ఏళ్ల నుండి ఎప్పుడూ నీళ్ల సమస్య రాలేదని గత రెండేళ్లుగా రోజురోజుకు త్రాగునీటి సరఫరా తగ్గిపోయిందన్నారు. గతంలో రోజు తాగు నీరు వచ్చేవని..గత రెండేళ్లుగా రెండు రోజులకు ఒకసారి వదులుతున్నారని తెలిపారు. అవి కూడా ఎప్పుడు వదులుతారో ఎంతసేపు వదులుతారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిమెంటు రోడ్లన్నీ తొవ్వి వాహనాలు ఇంటికి చేరే పరిస్థితి



లేకుండా చేశారని విమర్శించారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ ఈ కాలనీలో నివసించే ఉద్యోగులు వ్యాపారులు కలిసి 25 ఏళ్ల క్రితం సొంత ఖర్చులతో పైపులైన్లు వేయించుకున్నారన్నారు. గత 25 ఏళ్ల నుండి రాని త్రాగునీటి సమస్య ఇప్పుడే ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కొందరు నీళ్లు కొనలేక బోరింగులపై ఆధారపడ్డారన్నారు. జిల్లా కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉండడం బాధాకరమన్నారు. నగరంలో నీళ్ల ట్యాంకులు, నీటి శుద్ధి కేంద్రాలు ఏమయ్యాయి..శుద్ధి చేసిన త్రాగునీరు ఎక్కడ



పోతున్నాయని ప్రశ్నించారు. తాగునీటి సరఫరా లో వివక్షత చూపుతున్నారని విమర్శించారు. కలెక్టర్ పాటు అవసరమైతే రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గారు కూడా జోక్యం చేసుకోని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ పర్యటనలో కాలనీ ప్రతినిధులు సి జనార్దన్ రెడ్డి,బి రామ్ గోపాల్ రెడ్డి, డి రంగనాయకులు, పి పాల్గొనారెడ్డి, పి పి ఎస్ ఎస్ నగర నాయకులు సి వి వర్మ, ఎండి యూనిస్, ఎస్ అన్వర్ భాష, బి ప్రభాకర్ రెడ్డి,ఏ విశ్వనాథ్ చౌదరి, ఏ వెంకటేశ్వర్లు,జి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలి...కెవిపిఎస్ డిమాండ్..




**,కల్లూరు : ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్)**

కల్లూరు అర్బన్ పరిధి,32వ వార్డ్, ముజఫర్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో ముజఫర్ నగర్ ఆటో స్టాండ్ వద్ద పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షులు ఇ.రామాంజనేయులు అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కె.సుధాకరప్ప, కెవిపిఎస్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు యం.సి. ఆనంద్,డివైఎఫ్ఐ నగర కార్యదర్శి యస్. హుస్సేన్ భాష మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక మైనార్టీలపై జరుగుతున్న దాడులు కాస్త మతోన్మాదులు హత్యలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారని విమర్శించారు.ప్రవీణ్ పగడాల మరణం ముమ్మాటికి మతోన్మాదుల హత్యేనని, ప్రభుత్వం దీనిని ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ప్రవీణ్ పగడాల సోషల్ మీడియాలో పదేపదే తమకు ప్రాణహాని ఉందని చెబుతున్న ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా ఆయనకు సరైన భద్రత కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి కారణమని తెలిపారు.ఆయన మృతిపై ఇప్పటికే ప్రజాసంఘాలు,ప్రజాతంత్ర వాదులు,లౌకికవాదులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని,ప్రభుత్వం స్పందించి ఆయన మృతిపై సమగ్ర విచారణ జరిపించి న్యాయమైన రిపోర్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ కార్యకర్తలు కె.సురేష్,ఎం.శ్రావణ్, వై.సుధాకర్,ఎం.రాజు,మహేష్,వెంకటేష్, కె.బీసన్న,టి.ఈశ్వరమ్మ,మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని మాలలు నమ్మరు

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు వెంకటస్వామి



**కర్నూలు ప్రతినిధి మార్చి 28(రిపబ్లిక్ న్యూస్):** మాలల జేఏసీ పేరుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు వెంకటస్వామి కర్నూలు లో అన్నారు. కర్నూలు లోని మాలమహానాడు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం హర్షకుమార్, జూపుడి ప్రభాకర్ ను వాడుకున్నారని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి పాలన చూసి ప్రజలు 2024 ఎన్నికల్లోకూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. గత వైసీపీ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ని మాలలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేశామో ప్రజలకు చెప్పి రాష్ట్ర పర్యటన చేయాలని లేని పక్షంలో జగన్ పర్యటన లను మాలమహానాడు ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. త్వరలో సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కూటమి పెద్దలను కలుస్తానని తెలిపారు.

## ఇసుక రీచ్ ల వద్ద అక్రమాలపై ఎస్పీ కి ఫిర్యాదు



**కర్నూలు ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లాలోని ఇసుక రీచ్ ల వద్ద అక్రమలను అరికట్టాలని టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఇసుక రీచ్ ల వద్ద 18 టన్నుల ఇసుక కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 720 రూపాయలు మాత్రమే ధర నిర్ణయిస్తే రీచ్ నందు కాంట్రాక్టర్లు ఒక్క టిప్పరు కు అదనంగా 2500 రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. డబ్బులు ఎక్కువ ఇవ్వకుంటే ఇసుక ఇవ్వడం లేదని వారు వాపోయారు. కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉన్నవారికి వెంటనే ఇసుక లోడ్ చేస్తు మిగిలిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ప్రశ్నించే వారి వాహనాలకు ఇసుక ఎక్కువ లోడ్ వేసి అధికారులకు పట్టిస్తున్నారని తెలిపారు. రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక ను తరలిస్తున్నారని ఈవిషయం అధికారుల దృష్టికి తీసుకుని పోయిన ఫలితం లేకుండా పోయిందన్నారు.లైన్ ప్రకారం ఇసుక ను లోడ్ చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక ఇవ్వాలని వారు కోరారు. ఈవిషయం పై జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశామని టిప్పరు యజమాని జగన్ గౌడ్ తెలిపారు.ఈకార్యక్రమంలో టిప్పరు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్. అధ్యక్షుడు.జగన్ గౌడ్, బాలాజీ శేఖర్, విజయ్ కుమార్ రెడ్డి, వీరేష్, ధర్మ,తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీని కలిసిన ఎం.పి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి మార్చి 28(రిపబ్లిక్ న్యూస్)**

భారత ప్రభుత్వ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ప్రీత్ పాల్ సింగ్ ను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.. అనంతపురం ఎం.పి అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి ఢిల్లీలోని ప్రీత్ పాల్ సింగ్ కార్యాలయంలో ఆయనను కలిసిన ఎం.పి నాగరాజు.. జిల్లాలోని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు..



# ప్రైవేట్ హాస్పిటల్స్ లో నర్సింగ్ స్టాఫ్ ను వైద్య విద్య అర్హత ఉన్నవారినే తీసుకోవాలి

**ప్రైవేట్ హాస్పిటల్స్ లో వైద్య విద్య అర్హత లేనివారితో వైద్య సేవలు అందిస్తున్న వైనం**

**జిల్లా ఆరోగ్య వైద్య అధికారుల పర్యవేక్షణ లేదు.**

**నర్సెస్ %డ% నర్సింగ్ విద్యార్థి నాయకుడు భాస్కర్ నాయుడు డిమాండ్.**



**కర్నూలు ప్రతినిధి మార్చి 28(రిపబ్లిక్ న్యూస్)**

ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సెస్ నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ.కర్నూల్ లోని ప్రైవేట్ హాస్పిటల్స్ లో కచ్చితంగా నర్సింగ్ స్టాఫ్స్ ను తగిన విద్య అర్హత ఉన్నవారినే తీసుకోవాలి. చాలా హాస్పిటల్స్ లో యాజమాన్యం లాభం కోసం అరహులు కానీ ఇంటర్మీడియట్, పదవ తరగతి డిగ్రీ పాసైన, ఫెయిల్ అర్హులు కాని వారితో 6,7,8 వెలు, జీతాలు ఇచ్చి అలాగే నర్సింగ్ పూర్తి కానటువంటి విద్యార్థులతో వైద్య సేవలకు ఉపయోగించుకుంటున్నరు. మరియు అర్హత ఉన్నవారిని కూడా చాలిచాలని జీతాలు ఇచ్చి పని ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఇంకా చదివిన వారికి చదవని వారికి విలువ ఒకటేనా..?కనీసం అవగాహన లేకుండ ఉంటే ఎలా..? ఎంతో మంది పేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. కారణమేమనగా ఏం అయినా అంటే రోగికి ఆపరేషన్ జరిగే ముందు జరిగిన తర్వాత ఏమైనా మాకు సంబంధం లేదు అని కౌన్సెలింగ్ అని సంతకాలు మరియు వీడియోలు తీసుకుంటున్నారు హాస్పటల్ యాజమాన్యం. అయితే వైద్య విద్యార్థుల పరిస్తితి ఏంటి...? ఎంతోమంది రాష్ట్రాన్ని వదిలి బయట రాష్ట్రాలకు హాస్పిటల్లో పనిచేయడానికి వెళ్తున్నారు ఎందుకంటే లేబర్ఆక్ట్ ప్రకారం వేతనాలు కూడా ఇవ్వడం లేదు. హాస్పిటల్స్ లో డాక్టర్స్ లేకుండ కూడా ఆపరేషన్లు సర్జరీలు ఎన్నెన్నో జరుగుతున్నాయి ఎవరు అనుభవం కలిగిన వారు ఉంటే వాళ్ళే డాక్టర్లు. జిల్లా వైద్యాధికారులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఒకటే తెలియజేస్తున్న . రాష్ట్రంలోని ప్రైవేట్ హాస్పటల్లో పని చేస్తున్న నర్సులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా రాత్రనక పగలనక హాస్పిటల్ యాజమాన్యం పని ఒత్తిడితో ఇష్టం వచ్చినట్టు డబల్ డబల్ షిఫ్టింగ్ వేస్తూ నర్సులను ఇబ్బందులకు గురి చేస్తున్నార. ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతూ సమాజానికి ఆదర్శవంతమైన జీవితం జీవిస్తున్న ప్రైవేట్ నర్సులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నర్సులకు ప్రత్యేక స్థానం కల్పించాలి అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రైవేటు హాస్పిటల్ లో పనిచేస్తున్న నర్సులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత అలాగే ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాల పని ఒత్తిడి నుండి మినహాయింపు కల్పించాలి నర్సులకు జరిగే అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దివాకర్ బాబు,జిల్లా కార్యదర్శి రవి ప్రకాష్, ట్రెజరర్ శ్రీనివాసులు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయపరమైన చిక్కులను తొలగించి

## వెంటనే పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలి

**ఇది మాటల ప్రభుత్వము చేతల ప్రభుత్వం కాదు నిరుద్యోగులను వంచిస్తుంది**

**నిరుద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం. డివైఎఫ్ఐ**







**కర్నూలు ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్ )**

ఏపీ పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల చేసి రెండున్నర సంవత్సరమైనా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వెంటనే న్యాయపరమైన చిక్కులను తొలగించి పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని పాత పద్ధతిలోనే హొంగార్డుల రిజర్వేషన్ ని కొనసాగించాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కి ర్యాలీ నిర్వహించరు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నిరుద్యోగులతో కలిసి జాయింట్ కలెక్టర్ బి నవ్యకు వినతి పత్రం అందించారు. ధర్నా ను ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్లా పోలీస్ కానిస్టేబుల్ నిరుద్యోగ నాయకులు బాబు నాయక్ నాగార్జున మాట్లాడుతూ ఈరోజు జిల్లా పరిషత్ నుండి కలెక్టర్ కార్యాలయానికి న్యాయపరమైన చిక్కులను తొలగించి వెంటనే మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలి. 21/2 సం నుండి పెండింగ్ లో ఉన్న కానిస్టేబుల్ నోటిఫికేషన్ ను వెంటనే పూర్తి చేయాలి.నారా లోకేష్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ ను 6నెలలో పూర్తి చేస్తాం అన్నారు. ఇప్పుడు 9 నెలలు అయ్యింది ఇచ్చిన హామీ ని వెంటనే నెరవేర్చాలిసిఎం మనది మంచి ప్రభుత్వం అన్నారు మరి మాకు న్యాయం ఎక్కడ..మా బ్రతుకులు రోడ్డున పడ్డాయి బాగుచేసే దిక్కు ఎక్కడ..?సిబిఎన్ మా కానిస్టేబుల్ అభ్యర్థుల జీవితాలు చితికి పోతున్నయి ఆదుకోండిలి అని ప్లాకార్ట్స్ చేత పూని ఎర్రటి ఎండలో నినాదాలు ఇస్తూ ఇంతమంది నిరుద్యోగులు రోడ్డుపై కి రావడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క మాటను అమలు చేయకుండా వంచిస్తుందని ఆరోపించారు. నారా లోకేష్ ఎన్నికల ముందు అధికారంలోకొస్తే ఆరు నెలల లోపు నోటిఫికేషన్ ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 9 నెలలైనా ఒక్కసారి కూడా మంచి న్యాయవాదిని పంపించి న్యాయపరమైన చిక్కులను తొలగించడం లేదని చెప్పారు. తక్షణమే రాష్ట్రంలో ఫిజికల్ ఈవెంట్స్ పూర్తిచేసుకుని మెయిన్స్ ఎగ్జామ్స్ కోసం ఎదురు చూస్తున్నా 39,000 మంది నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు వస్తే దానికి సంపూర్ణమైన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, హొం శాఖ మంత్రి బాధ్యత వహించాలని తెలిపారు. జనసేన బిజెపి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిరుద్యోగులు రోడ్డుపైకి వచ్చిన వెంటనే నెలలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం తరువాత నిద్రలో జారుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ భాష, నగర ఉపాధ్యక్షులు మహేష్ ఓల్డ్ సిటీ కార్యదర్శి అంజి నిరుద్యోగ నాయకులు నరేష్ రమేష్ ఏపీ కానిస్టేబుల్ అభ్యర్థులు 200 మంది పాల్గొన్నారు.

# జమ్ కేర్ కామినేని హాస్పటల్లో క్లిష్టమైన భుజం మార్పిడి ఆపరేషన్ విజయవంతం

**కర్నూలు ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నగరంలోని జమ్ కేర్ కామినేని హాస్పిటల్లో క్లిష్టమైన భుజం మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా చేశామని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ రవిబాబు తెలిపారు. నంద్యాల జిల్లా గాజులపల్లికి చెందిన జయమ్మ అనే పేషెంట్ కు గత సంవత్సరం జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ లో మోకాలు మార్పిడి చేశామని, ఆమెకు 6 నెలల నుండి కీళ్ల నొప్పులు అధికమై చెయ్యి కూడా పైకి ఎత్తలేని పరిస్థితుల్లో హాస్పిటల్ లో చేరిందని. ఆమెకు ఎమ్మారై, ఎక్స్ రే అన్ని రకాల టెస్టులు చేసిన అనంతరం కుడి భుజం ఎముకలు పూర్తిగా అరిగి పోయినట్లు నిర్ధారణ జరిగిందన్నారు. ఈ వ్యాధిని ఆంకలోసిస్ అంటారని, దీనికి ఉత్తమ చికిత్స భుజం మార్పిడి చేయడమేనని, భుజం మార్పిడి ఆపరేషన్ చాలా క్లిష్టమైనదన్నారు. ఈ ఆపరేషన్ ప్రముఖ నగరాలైన హైదరాబాదు, బెంగళూరు తదితర ప్రాంతాల్లో మాత్రమే చేస్తున్నారని. ఈ ఆపరేషన్ ఇప్పుడు కర్నూలు నగరంలో జమ్ కేర్ కామినేని హాస్పిటల్ లో చేశామని డాక్టర్ రవిబాబు తెలిపారు. భుజం మార్పిడిలో కాంప్లెక్స్ ప్రొసీజర్ రివర్స్ షోల్డర్ ఆర్థోప్లాస్టి




చేశారు. దీనివల్ల రోగికి భుజం కదలిక పూర్తిగా వచ్చింది. ప్రస్తుతం పేషంటు ఫిజియోథెరపీ చికిత్సతో కోలుకుంటున్నదని డాక్టర్ రవి బాబు తెలిపారు. ఈ ఆపరేషన్ లో మత్తు డాక్టర్లు ఆదిత్య, మాధవి తదితర బృందం పాల్గొన్నారు. ఎటువంటి కీళ్లు, ఎముకలు వ్యాధులకైనా జెమ్ కేర్ హాస్పిటల్ లో అత్యుత్తమ చికిత్సలు, ఆపరేషన్ లు చేస్తామన్నారు. జమ్ కేర్ కామినేని హాస్పిటల్ లో క్లిష్టమైన భుజం మార్పిడి ఆపరేషన్ విజయవంతం చేసినందుకు డాక్టర్ చంద్రశేఖర్,



డాక్టర్ బాలమురళీకృష్ణ, డాక్టర్ రామమోహన్ రెడ్డి, డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ ఆదిత్య, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ గణేష్, నదీమ్, కృష్ణవేణి, ఆపరేషన్ చేసిన డాక్టర్ రవిబాబుకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

డాక్టర్ రవిబాబు గురించి క్లుప్తంగా చెప్పాలంటే డాక్టర్ రవిబాబు ఎంబీబీఎస్, ఎంఎస్ కర్నూలు నగరంలోని మెడికల్ కాలేజీలో చదివారు. ఫెలో షిప్, స్పోర్ట్స్ ఇంజురీస్, ఆర్తో ప్లాస్టి బెంగళూరు కేరళలో పూర్తి చేశారు. అబ్జర్వర్షిప్ జర్మనీ, సింగపూర్ లో చేశారు. ఇప్పుడు కర్నూలు నగరంలోని జెమ్ కేర్ కామినేని హాస్పిటల్లో అత్యుత్తమ సేవలందిస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట సంజీవని

**-పాములపాడు మండలంలోని, బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య**

**పాములపాడు మార్చి 28 రిపబ్లిక్ న్యూస్:-**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంకు చెందిన ముక్కల సుచిత్ర కి 40,000/-రూపాయల, మరియు మద్దూరు గ్రామంకు చెందిన జడల్ నాయక్ కి 20,524/-రూపాయల, లింగాల, పాములపాడు, రుద్రవరం, తదితర గ్రామాల బాధితులకు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య సిఫార్సుతో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి నిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త. జయసూర్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల పక్షపాతి అని, పేదలకు ఆపన్న హస్తం అందించటంలో ఎప్పుడు ముందుంటారని, పేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాది రూపాయలను అందించి ఇంటి పెద్ద



కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కొనియాడారు. అడిగిన వెంటనే అతితక్కువ సమయంలో తమను పెద్ద మనస్సుతో ఆదుకున్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి లబ్దిదారులకు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, వేంపెంట గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కడియం.వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జ్ బండ్లమురి.చంద్రశేఖర్, లక్ష్మీకాంత రెడ్డి, ఆదిరెడ్డి, కంభం.మోహన్ గౌడ్, వై. దానమయ్య, గంట. రమేష్, గంట మధు సుధాకర్, నాగేశ్వరావు, లింగేష్ గౌడ్, వినయ్, రాజేష్, లెనిన్ బాబు, రామకృష్ణ, తోట నారాయణ, నరసింహుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రజా సమస్యలను పరిష్కరించేదిశలో ముందుకు వెళ్తున్నాం..

**రాష్ట్ర మంత్రి టీజీ భరత్.**

**మీ సమస్య - మా పరిష్కారం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి టీజీ భరత్**

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాతో కలిసి ప్రజల సమస్యలు తెలుసుకున్న మంత్రి టీజీ భరత్**

**అక్కడికక్కడే పలు సమస్యలను పరిష్కరించిన మంత్రి**

**కర్నూలు ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో తాము ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నియోజకవర్గ ప్రజల నుండి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కోసం ఆయన మీ సమస్య %-% మా పరిష్కారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన కార్యాలయంలోని శ్రీ ఆర్య ఫంక్షన్ హాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు.కర్నూలు నగరంలోని వివిధ వార్డుల నుండి ప్రజలు వచ్చి త్రాగునీటి సమస్యలు, విద్యుత్ స్తంబాలు, డ్రైనేజీ, పింఛన్లు, ల్యాండ్ సమస్యలు, ఉద్యోగాల కొరకు అప్లికేషన్లు, ప్రభుత్వాసుపత్రికి సంబంధించిన సమస్యలు, రెవెన్యూ సేవలు, ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులు, ప్రాపర్టీ టాక్స్, రోడ్లు, పార్కులు, పలు అభివృద్ధి పనులు చేయాలంటూ మొత్తం 144 సమస్యలకు సంబంధించి వినతిపత్రాలు అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి



కోసం వచ్చిన దరఖాస్తులు తీసుకొని వెంటనే సహాయం అందేలా కృషి చేస్తామని బాదితులతో మంత్రి చెప్పారు. దీంతో పాటు త్రాగునీటి సమస్యలను వెంటనే మున్సిపల్ కమిషనర్కు చెప్పి పరిష్కరించాలని చెప్పారు. నిరుద్యోగులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ కోసం ఏర్పాటుచేసిన సీడ్ ఏపీ యాప్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వంలో తప్పకుండా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. వార్డుల్లో డ్రైనేజీల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గంలోని ప్రజలు సమర్పించిన వినతులను సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు 9 నెలలు దాటిందని, కర్నూలులో ఉండే సమయంలో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నియోజకవర్గంలోని ప్రజల నుండి వచ్చే



వినతులను స్వీకరించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ఈరోజు నూతనంగా "మీ సమస్య %-% మా పరిష్కారం" అనే కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను స్వీకరించి అధికారుల సమక్షంలోనే సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, ఢిల్లీతో పాటు విదేశాలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. అందుకే నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అధికారులు ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. ప్రజల సమస్యలు తీర్చేదే తమ ఎన్డీయే ప్రభుత్వం అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీఓ సందీప్, టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గుంటుపల్లి హరి బాబు





**నంద్యాల, మార్చి 28, రిపబ్లిక్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఈరోజు ప్రకటించిన మార్కెట్ యార్డ్స్ చైర్మన్ లిస్టులో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మేన్ గా గుంటుపల్లి హరిబాబు కు చోటు కల్పించడం జరిగింది . ఈ సందర్భంగా నంద్యాల నూతన 17 వ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తన బృందంతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని స్థానిక మంత్రి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ మంత్రి ఫరూక్ నాపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలియజేస్తూ నాకిచ్చిన పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు .. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు , నాయకులు హరిబాబు కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.





# కూటమి ప్రభుత్వంలో..రోడ్లు కళ కళ

**ప్రభాకర్ ను అభినందించిన జేఎస్పీ కేంద్ర కార్యాలయం**

**నందికొట్కూరు మార్చి28(రిపబ్లిక్ న్యూస్)**



కూటమి ప్రభుత్వం వచ్చాక (టీడీపీ, జనసేన,బిజేపీ) కూటమి ప్రభుత్వంలో పల్లె రోడ్లు కళ కళ లాడుతున్నాయి.నంద్యాల జిల్లా మిడుతూరు మండల కేంద్రం నుండి దేవనూరు, చౌటుకూరు మీదుగా ఓర్వకల్లు వరకు 20 కిలో మీటర్లు తారు రోడ్డు వేయడంతో పల్లె గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ మిత్రుల మండల యువకులు గుడిపాడు ప్రభాకర్ తారు రోడ్డు పనులను పరిశీలిస్తూ ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ సారాధ్యంలో రహదారులతో పాటు ప్రయాణికులు ప్రజలు వాహనాలు ప్రశాంతంగా ఇంటికి చేరుకునే విధంగా రోడ్లను నందన వనంగా తీర్చి దిద్దుతున్నారని అన్నారు. ప్రయాణికులు వాహనాలు వెళ్లాలంటే ఇంత వరకు రోడ్లు గుంతలు గుంతలుగా అద్వాన్నంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని అన్నారు. ప్రభాకర్ జనసేన పార్టీ సభ్యత్వంలోనూ మరియు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నందుకు గాను జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రభాకర్ ను ఫోన్ ద్వారా అభినందించారు.ఈ కార్యక్రమంలో రాజు యుగంధర్,నాని,శంకర్ పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

**- పలు ప్రాంతాలలో పెట్రోల్ బంకుల దగ్గర జరుగుతున్న నేరాలను అదుపు చేసేందుకు ఆరా తీస్తున్న పోలీసులు.**

**- నిందితుల కొరకు డ్రోన్ కెమెరాలతో నిఘాను పటిష్టం చేసిన పోలీసులు.**





**కర్నూలు ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంతపాటిల్ ఐపీఎస్ పేర్కొన్నారు. పెట్రోల్ బంకుల దగ్గర జరుగుతున్న నేరాలపై ముమ్మరంగా దర్యాప్తులు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.సబ్ డివిజన్ల వారిగా డ్రోన్ కెమెరాలను పంపి పెట్రోల్ బంకుల వద్ద నిఘా పటిష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు.ఇందులో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో పెట్రోల్ బంకుల దగ్గర జరుగుతున్న నేరాల గురించి ఆరా తీస్తున్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, నిశిత ప్రాంతాలను, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు.





# అట్టహాసంగా పల్లె పండుగ

**సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**




వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**బండి ఆత్మకూరు,మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్):-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా సిసి రోడ్లు పూర్తయిన గ్రామాల్లో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పర్యటించి సిసి రోడ్ల ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండలంలోని పెద్దదేవలాపురం, కడమల కాల్వ ఎర్రగుంట్ల తదితర గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల టిడిపి నాయకులతో కలిసి సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శ్రీశైలం నియోజకవర్గం లో 20 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. అనంతరం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులకు 50 శాతం రాయితీతో మంజూరైన వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఏపీ ఆగ్రోస్ డిఎం జయచంద్రారెడ్డి,డివిజనల్ వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారిని స్వాతి, టిడిపి నాయకులతో కలిసి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తహాసిల్దార్ పద్మావతి,ఎంపీడీవో దస్తగిరి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీనరసింహ, ట్రాన్స్కో ఎఇ కంబగిరి, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్లు మనోహర్ చౌదరి, అల్లె ఈశ్వర్ రెడ్డి,సుబ్బ లక్ష్మయ్య, టిడిపి మండల ఇన్చార్జి నందిపాటి నరసింహారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, సేగిరెడ్డి రమణారెడ్డి, దూదేకుల సిద్దయ్య, జగన్మోహన్ రెడ్డి, శివయ్య, భరద్వాజ శర్మ, తాటికొండ బుగ్గ రాముడు, వెంకటాపురం శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ పెద్దన్న, ఎర్రగుంట్ల గ్రామ సర్పంచ్ కాలురి శ్వేత కుమారి, మద్దిగారి బలరాముడు, మదన భూపాల్ నాయుడు, పాపయ్య, నానుగొండ కృష్ణారెడ్డి, కృష్ణ నాయక్, డిష్ రామలింగం, సాయిబాబా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి వివిధ గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

# పండుగ రోజుల్లో సైతం పన్నులు చెల్లించవచ్చు

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ వెల్లడి

### 50% వడ్డీ రాయితీ ఈ నెల 31తో ముగింపు

### ఉదయం 9 నుండి రాత్రి 9 వరకు పన్ను వసూళ్లు



కర్నూలు ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్)
ఈ నెల 30, 31వ తేదీల్లో ఉగాది, రంజాన్ పండుగ రోజుల్లో సైతం ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలను ప్రజలు చెల్లించవచ్చని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేదీతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 50% వడ్డీ రాయితీని ప్రజలు అధిక సంఖ్యలో వినియోగించుకుంటున్నారని, సెలవు దినాల్లో సైతం పన్నులను చెల్లించవచ్చని సూచించారు. ఆది, సోమవారాల్లో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 వరకు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో సైతం పన్నులు చెల్లించవచ్చన్నారు. అదేవిధంగా ప్రజలు ఇంటి నుంచే పన్నులను డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా చెల్లించవచ్చని, వాట్సాప్ నెంబర్ 9552300009, పురసేవ యాప్, వెబ్‌సైట్ **https://cdma.ap.gov.in/en/ptpayments** లలో చెల్లించవచ్చని అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ వెల్లడించారు.
ప్రత్యేక కౌంటర్లు ఇక్కడే: 1. కల్లూరు వార్డు కార్యాలయం – 85వ సచివాలయం
2. జె.యన్.ఆర్. నగర్ (రైతు బజార్ సమీపంలో) – 62వ సచివాలయం)3. బాలాజీ నగర్ – 104వ సచివాలయం

# ఏప్రిల్ 4వ తారీకు కర్నూల్ లో జరిగే రైతు జాతీయ సదస్సును జయప్రదం చేయండి





**కర్నూలు ప్రతినిధి మార్చి 28 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జాతీయ మహాసభలు ఏప్రిల్ 15 16 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రం లోని నాగపట్నం నగరంలో జరిగే ఆల్ ఇండియా జాతీయ రైతు మహాసభ లను జయప్రదం కోరుతూ రేపు నెల 4వ తారీఖు న కర్నూల్ నగరంలో ప్రాంతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని ఈరోజు కల్లూరు కర్నూలు ఓర్వకల్లు మండల గ్రామాలలో ఆటో మైక్ ప్రచారం కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దంభోలం శ్రీనివాసరావు నాయకత్వం వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణ రెడ్డి జండా ఊపి ఆటో మైక్ ప్రచార జాత కార్యక్రమా ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న పాలకుల విధానాల వల్ల బిక్షగాడిగా మారే పరిస్థితి దాపురించిందని మనల్ని పరిపాలిస్తున్న పాలకులు రైతు సమస్యల పట్ల సీత కన్ను పెట్టడం ద్వారా దేశంలో నేడు రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు దేశంలో పెరుగుతున్నాయని రైతులు పెట్టిన పెట్టుబడులు చేతికి రాక పండించిన పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా నిలవడానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్న %రైతుల పండించిన పంటకు %మీరా% మినిమం సపోర్ట్ ప్రైస్ విధానం పాలకులు అమలు చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని రైతులు బిక్షగాలుగా మారకముందే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం బ్యాంకుల ద్వారా తీసుకున్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రైతులకు అనుసంధానం చేయాలని 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని అఖిల భారత రైతు సంఘం డిమాండ్ చేస్తున్నది కావున ఏప్రిల్ 4వ తారీఖు కర్నూలు నగరంలో జరిగే రైతు జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కేరళ రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పి. ప్రసాద్ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గారు మాజీ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఎం రఘువీరా రెడ్డి ఆల్ ఇండియా కిసాన్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం గౌరవ అధ్యక్షులు
పి రామచంద్రయ్య గారు హాజరవుతున్నారు కావున ఈ సదస్సును జయప్రదం చేయాలని ప్రతి రైతుకు పిలుపునివ్వడం జరిగినది ఊరూరు ఆటో మైకు ప్రచార జాత ఊరు ఊరు తిరిగి రైతులను చైతన్యవంతం చేయడానికి ఈ ప్రచార జాత ఉపయోగపడుతుందని రైతులు అధిక సంఖ్యలో ఈ సదస్సు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు %హా%. గిడ్డమ్మ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు పీ 4 విధానం అమలు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






**కర్నూలు, ప్రతినిధి మార్చి 28: (రిపబ్లిక్ న్యూస్)**
సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ 4 విధానాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.
శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పేదరిక నిర్మూలనకు %గా%4 (ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యం) విధానం పై స్టేక్ హోల్డర్లతో, ఇండస్ట్రియల్ అసోసియేషన్స్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రముఖులు తదితరులతో చర్చించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా ముఖ్యమంత్రి పేదరికం లేని సమాజంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో పీ4 (పబ్లిక్-ప్రైవేటు-పీపుల్స్-పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమాన్ని ఉగాది నాడు ప్రారంభించనున్నారని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అత్యంత పేదరికం లో ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ఈ కార్యక్రమం లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు...వీరిని గుర్తించేందుకు గత నెల 25వ తేది నుండి మార్చి 25వ తేది వరకు సర్వే ను నిర్వహించడం జరిగిందన్నారు...ఈ సర్వేలో ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం మందిని గుర్తించడం జరిగిందన్నారు..పీ4 విధానంలో భాగంగా పేదరిక నిర్మూలనకు వీలుగా 10 సూత్రాలను అనుసరించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు..జీరో పావర్టీ, ఉపాధి, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం,ప్రతి కుటుంబానికి నీరు ఇవ్వడం, రైతు-వ్యవసాయ సాంకేతికత, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛ ఆంధ్ర తదితర సూత్రాల అమలు ద్వారా పీ4 విధానం అమలు అవుతోందన్నారు. పేదలకు అండగా నిలవాలనుకునే దాతలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమం లో భాగస్వాములు అయి, తగిన సహకారం అందచేయవచ్చని కలెక్టర్ తెలిపారు.. అండగా నిలబడే వారిని మార్గదర్శిగా పేర్కొంటూ, పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్గదర్శి తోడ్పడతారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి క్యూ ఆర్ కోడ్ ఉందని, తద్వారా మీ అభిప్రాయాలు తెలియచేయవచ్చని కలెక్టర్ సూచించారు.. పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.. ప్రభుత్వము అధికారంలోకి వచ్చినప్పటి నుండి కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు.. పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, దీపం పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.. మిగిలిన కార్యక్రమాలు అమలు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలని, అట్టడుగున ఉన్న వారిని పైకి తీసుకొని రావాలన్న ఉద్దేశంతోనే %గా% 4 కార్యక్రమాన్ని ఉగాది రోజున ప్రారంభించుకుంటున్నామన్నారు ... పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చేందుకు మార్గదర్శకులుగా ముందుకు రావాలని, పి4 విధానంలో భాగస్వాములై సహాయ సహకారాలు అందజేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్-స్వర్ణాంధ్ర 2047లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు..రాష్ట్రంలో స్థిరమైన అభివృద్ధి సాధించే దిశగా లక్ష్యాలను రూపొందించుకుని, ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తోందన్నారు.. జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా వెనుకబడి ఉందని, ఈ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కు అత్యున్నత వర్గాలు మార్గదర్శకులుగా ముందుకు వచ్చి తగిన సహకారం అందచేయాలని ఎమ్మెల్యే సూచించారు..
పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పీ4 విధానం ముఖ్యమంత్రి కి ఇష్టమైన అంశమని తెలిపారు..జిల్లాలో పెన్షన్ పంపిణీ లో ముందు ఉన్నామని, అలాగే ఈ కార్యక్రమంలో కూడా ముందు ఉండి పేదరిక నిర్మూలనకు ముందుకు రావాలని, ఇందుకోసం తమ వంతు సహకారాన్ని కూడా అందచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు..సమావేశంలో పీ 4 విధానం అమలుకు సంబంధించి పలువురు పరిశ్రమల ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలియచేశారు..
సమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మరో నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



హెళగుంద పోలీస్ స్టేషన్లో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు నిలబెట్టిన దృశ్యం

**కర్నూలు ప్రతినిధి మార్చి28(రిపబ్లిక్ న్యూస్):**హెళగుంద, ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులో ప్రవహిస్తున్న వేదావతి(హగరి)నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మరో నాలుగు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఇటీవలే మార్లమడికి గ్రామానికి చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లను- పట్టుకుని సీజ్ చెయగ తాజాగ ఆలూరు, అరికెర, అరికెర తాండకు చెందిన వ్యక్తులు నదిలో అక్రమంగా ఇసుకను తవ్వుకుని తీసుకెళ్తుండగ ముద్దటమాగి క్రాస్ వద్ద దాడి చేసి పట్టుకున్నామన్నారు. పట్టుబడ్డ ఈ ఇసుకు ట్రాక్టర్లను జిల్లా మైనింగ్ శాఖాధికారులకు అప్పగిస్తామని ఎస్ఐ వెల్లడించారు.

# బదిలీపై వెళ్లిన అధికారికి ఘన సన్మానం



ఏపిడి బాలాజీ నాయక్ కి పుష్పగుచ్చం అందిస్తున్న ఉప సర్పంచ్ రామలింగేశ్వర రెడ్డి

**బండి ఆత్మకూరు, మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): –** బదిలీపై వెళ్లిన అధికారినీ సహచర ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. నంద్యాల జిల్లా డ్వామ ఏపిడి బాలాజీ నాయక్ ఇటీవల అనంతపురం జిల్లా పుట్టపర్తి బదిలీపై వెళ్లారు. దీంతో నంద్యాలలోని ఏపీడి కార్యాలయంలో బదిలీపై వెళ్లనున్న ఏపిడిని సహచర ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు, శాలువలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఇందులో భాగంగా బండి ఆత్మకూరు మండలం, పార్నపల్లె గ్రామ ఉప సర్పంచ్ రామలింగేశ్వర రెడ్డి యువకులు షేక్ సమీర్ పసుపల మధు లతో కలిసి ఆయన ఏపిడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంజాయిబుల్ ఎడ్యుకేషన్... లోకేష్ 'నో బ్యాగ్ డే' కీలక లక్ష్యాలివే!



అమరావతి,మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): –
బరువైన బ్యాగులు.. బ్యాగుల నిండా పుస్తకాలు.. చూసేవారికి వెళ్తోంది చదువుకోవడానికేనా అనే సందేహాలు.. ర్యాంకుల వేటలో ఈ పుస్తకాల మోతతో.. మస్తిష్కానికి పుస్తకం తప్ప మరో ఆలోచన లేని పరిస్థితులు.. దీంతో బాల్యం అంటే పుస్తకాలు, మార్కులు తప్ప మరొకటి లేకుండా గడిచిపోతున్న వ్యవహారాలు.. ఈ సమయంలోనే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం తీసుకున్నారు.
బాల్యం అంటే.. కేవలం పుస్తకాల మోత మాత్రమే కాదని.. ఆ మోతలకు, రొటీన్ ఆలోచనలకు స్వస్తి పలికేలా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు బ్యాగుల మోత తప్పించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే... నో బ్యాగ్ డే అమలు చేస్తోన్నారు. దీనివల్ల... నెలలో ఒక్క రోజైనా బ్యాగు లేకుండా స్కూలుకు వెళ్లి.. సరికొత్త విషయాలపై అవగాహన, ఆసక్తికి పెంచుకునేలా చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రతి నెలా మూడో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలు చేస్తున్నారు. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. నెలలో ఒక రోజు కాదు.. వారంలో ఒకరోజు కచ్చితంగా కేవలం పాఠ్యపుస్తకాల చదువులు మాత్రమే కాకుండా.. ఎన్నో విషయాలపై విద్యార్థి దశలో అవగాహన, ఆసక్తి పెంచుకునేలా ఆలోచన చేశారు. ఈ విషయాన్ని ఇటీవల ఎక్స్ లో వెల్లడించారు.
ఇందులో భాగంగా... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని.. ఇప్పటివరకు మూడో శనివారం మాత్రమే ఉన్న నో బ్యాగ్ డేని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలుచేస్తామని.. ఆ రోజు విద్యార్థులకు క్విజ్ లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. మరోవైపు... పాఠశాల విద్యలో సమగ్ర సంస్కరణలతో లోకేష్ దూసుకుపోతున్నారనే చర్చ వినిపిస్తోంది. ఈ రకమైన చొరవ విద్యార్థులను స్కిల్ టెస్ట్, స్పోకెన్ ఇంగ్లిష్, స్పెల్ బీ పోటీలు, వృత్తి విద్య, లలిత కళలు, ప్రదర్శన కళలు, మార్క్ పార్లమెంట్ సెషన్స్ మొదలైనవాటికి అవసరమైన నైపుణ్యాలతో సన్నంధం చేయడం ఏపీ విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. నో బ్యాగ్ డే నాడు ఇవన్నీ అమలుచేయనుంది. ఇదే సమయంలో... పాఠాంశాల్లో వృత్తి విద్యను చేర్చడం జరుగుతుంది. దీనివల్ల విద్యార్థులకు వివిధ చేతిపనులలో ఆచరణాత్మక అనుభవం లభిస్తుంది. అదేవిధంగా.. ప్రత్యేక విద్యావేత్తలు, కెరీర్ %ఆ% మానసిక ఆరోగ్య సలహాదారులు సామాజిక పరస్పర చర్య, నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించిన పలు వినోద ఆటలతో కార్యకాలాపాలను నిర్వహిస్తారు. అదేవిధంగా... కేవలం విద్య మాత్రమే కాదు, ప్రతీ విద్యార్థికి నైతిక విలువలు కూడా నేర్పించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మార్గదర్శకాలను అనుసరించి విలువ ఆధారిత విద్యాసెషన్స్ వల్ల విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తాయి. ఇవి వారికెంతగానో ఉపయోగపడతాయి. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలు ఏకపక్ష విధానాల కారణంగా.. లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తప్పుకున్న పరిస్థితి. వీటికి సంబంధించిన గణాంకాలు ఇప్పటికే లోకేష్ ఏపీ అసెంబ్లీలో వెల్లడించారు! ఈ క్రమంలో... వరుసగా రెండు నుంచి మూడు నెలలు విద్యార్థులు గైర్హాజరైతే.. వారి వివరాలను డ్రాప్ బాక్స్ లో ఉంచారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,94,863 మంది విద్యార్థుల పేర్లను ఈ డ్రాప్ బాక్స్ లో నమోదు చేశారు. అయితే.. 10వ తరగతి ఫెయిల్, ఐటీఐ, పాలిటెక్నిక్ లలో ఉన్న విద్యార్థులను మినహాయించి గత విద్యా సంవత్సరంలో డ్రాప్ అవుట్ అయినవారి సంఖ్య 4,85,662గా తేలింది. ఇదే సమయంలో ఆర్థిక ఇబ్బందులు కూడా ఈ డ్రాప్ అవుట్స్ కి కారణం అని తేలింది. 'అమ్మ ఒడి' అమలు చేశామని, సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా చేశామని చెప్పే గత ప్రభుత్వ హయాంలో 1,75,254 మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా డ్రాప్ అవుట్ అయ్యారనే లెక్కలు చెబుతున్నాయి! ఈ క్రమంలో... తాజా పరిశోధనల్లో 6,178 మంది విద్యార్థులు మరణించినప్పటికీ వారి పేర్లు డ్రాప్ బాక్స్ లోనే ఉన్నాయని చెబుతున్నారు.
ఇదే సమయంలో... తల్లితండ్రులు వలసల కారణం 82,103 మంది, అనాథలకు సరైన ఆశ్రయం లేక 1,632 మంది వారి విద్యను కొనసాగించలేకపోయారు. దీనికితోడు సమీపంలో పాఠశాలలు లేకపోవడం, తగినంత రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల 44,818 మంది విద్యార్థులు చదువు మానేశారు.
ఈ నేపథ్యంలోనే నారా లోకేష్ నో బ్యాగ్ డే కి.. విద్యా అభివృద్ధితో పాటు ప్రతీ వారం విద్యార్థులకు సంతృప్తికరమైన, ఆకర్షణీయమైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా చేసుకుంది. అయితే... ఇది ప్రారంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థలో సమూల మార్పులతో లోకేష్ ముందుకు రాబోతున్నారని తెలుస్తోంది. ఈ వేగవంతమైన సాంకేతిక పోటీ ప్రపంచంలో.. విద్యార్థుల భవిష్యత్తును అద్భుతంగా రూపొందించడానికి ఏపీ విద్యాశాఖ మంత్రి అపూరుపమైన కృషిని, సమయాన్ని అంకితం చేస్తున్నారనే చెప్పాలి.

# రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్





**కర్నూలు ప్రతినిధి రిపబ్లిక్ (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలోని మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ టేకర్ కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వంద మందికి రంజాన్ తోఫా కిట్లను అందించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. మంచి చేసేవాళ్లను ప్రజలు ప్రోత్సహిస్తే మరిన్ని మంచి కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంచి చేసేది ఎవరో ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. తమ ప్రభుత్వ హయాంలో కర్నూలు జిల్లాకు ఎన్నో పరిశ్రమలు వస్తాయని.. యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి చెప్పారు. దేశంలోనే మంచి విద్యా వ్యవస్థ ఆంధ్రప్రదేశ్లో ఉండేలా చేసేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఇబ్రహీం, రబ్బాని, మహబూబ్, మునాఫ్, రమీజ్, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్‌తో హరీశ్ శంకర్ సినిమా

ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ్ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టర్‌ను అందుకున్నాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ్ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.



# కొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్ట్‌లలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.

# రూ.700 కోట్ల బడ్జెట్‌తో హృతిక్‌రోషన్ సినిమా

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకోచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.



# క్రేజీ కాంబో

## విజయదేరవకొండతో కీర్తిసురేష్ సినిమా



'మహానటి'తో జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకున్న కీర్తి సురేష్ ఈ మధ్య తెలుగులో కనిపించడం లేదు. గతేడాది వివాహం బంధంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. గతంలో హోమ్లీగా కనిపించే ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్‌లోకి వెళ్లగానే తనలోని మరో కోణాన్ని బయటపెట్టింది. బేబీ జాన్‌తో ఆమె గ్లామర్‌కి నార్త్ జనాలు ఫిదా అయిపోయారు. దీంతో సినిమా డిజాస్టర్ అయినా కీర్తి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. పెళ్లి తర్వాత దూకుడి పెంచిన కీర్తి మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది. దీంతో ఆమెకు వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. నితిన్, వేణు యెల్దండి కాంబినేషన్లో దిల్ రాజు నిర్మిస్తోన్న 'ఎల్లమ్మ'లో కీర్తి సురేష్ నటిస్తోందంటూ వార్తలొస్తున్నాయి. ఈ క్యారెక్టర్ కోసం ముందుగా సాయిపల్లవిని అడిగితే డేట్స్ అడ్జస్ట్ లేక నో చెప్పేసిందట. దీంతో ఆమె ఆఫర్ కీర్తి వద్దకు చేరినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై యూనిట్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. తాజాగా ఈ భామ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పక్కన ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీని తర్వాత 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన్' మూవీ చేయనున్నాడు. దీనికి దిల్ రాజు నిర్మాత. ఈ ప్రాజెక్టులో కీర్తి సురేష్‌ని తీసుకుంటే కాంబినేషన్ అదిరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. ఇక సుహాస్ పక్కన 'ఉప్పు కప్పురంబు' మూవీ ఇప్పటికే కన్ఫామ్ అయిన సంగతి తెలిసిందే. జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకుని 'మహానటి'గా కీర్తించబడుతోన్న కీర్తి సురేష్ ఇకపై కమర్షియల్ బాటలో నడుస్తూ గ్లామర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవాలని తెగ ఆరాటపడుతోందట. చాలామంది హీరోయిన్లు కెరీర్ తొలినాళ్లలో గ్లామర్ పాత్రలు చేసి పెళ్లి తర్వాత హోమ్లీగా కనిపించడానికి ప్రయత్నిస్తారు. కీర్తి మాత్రం ఇన్నాళ్లూ కాస్త పద్ధతిగా కనిపించి పెళ్లి తర్వాత గ్లామర్ ట్రీట్ ఇవ్వడానికి తెగ కష్టపడుతోంది. బాలీవుడ్‌కి వెళ్లిన తర్వాత తత్వం బోధపడి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉండొొచ్చని ఫాన్స్ అనుకుంటున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను లైన్లో పెడుతోన్న కీర్తికి ఒకట్రెండు హిట్లు పడ్డాయంటే ఇప్పట్లో ఆమె కెరీర్‌కు ఢోకా ఉండదు. ఇక బాలీవుడ్‌లో 'బేబీ జాన్' తర్వాత రాకింగ్ స్టార్ రణబీర్ కపూర్ పక్కన కీర్తి ఛాన్స్ కొట్టేసినట్లు ప్రచారం జరుగుతోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కే ఈ మూవీలో కీర్తి సురేష్ గ్లామర్ షోకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. అయితే ప్రస్తుతం రామాయణ, లవ్ అండ్ వార్‌బీ యానిమల్ పార్క్ వంటి చిత్రాలతో రణబీర్ బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందో క్లారిటీ లేదు.



# పూరీ జగన్నాథ్ సినిమాకు నో చెప్పాను: రకుల్ ప్రీత్ సింగ్



పెళ్లి చేసుకున్న తర్వాత కూడా రకుల్ ప్రీత్ సింగ్ తన యాక్టింగ్ కెరీర్ ను కొనసాగిస్తోంది. తాజాగా ఓ ఇంట్వర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. చదువుకునే రోజుల్లోనే తాను మోడలింగ్ ఇండస్ట్రీకి వచ్చానని... అప్పుడు తనకు సినిమాల గురించి పెద్దగా తెలియదని చెప్పింది. సౌత్ సినిమా గురించి అస్సలు తెలియదని వెల్లడించింది. కాలేజ్ లో చదువుకుంటూ మోడలింగ్ చేస్తున్నప్పుడు తన ఫొటోలు చూసి కన్నడ సినీ పరిశ్రమ నుంచి తొలి అవకాశం వచ్చిందని రకుల్ తెలిపింది. దక్షిణాది చిత్రాల గురించి తనకు ఏమీ తెలియకపోవడంతో చాలా ఆలోచించానని... వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో 'గిల్లి' సినిమాలో నటించానని వెల్లడించింది. తన తొలి సినిమాతోనే యాక్టింగ్ అంటే తనకు ఎంతో నచ్చేసిందని... చదువు పూర్తి చేసి సినిమాల్లో కొనసాగాలని డిసైడ్ అయ్యానని తెలిపింది. తొలి సినిమా విడుదల తర్వాత దర్శకుడు పూరి జగన్నాథ్ నుంచి తనకు ఫోన్ వచ్చిందని... ఆయన తనను 70 రోజుల డేట్స్ అడిగారని... తాను నో చెప్పానని వెల్లడించింది. సినిమాలపై అవగాహన లేక చాలా చిత్రాలను వదులుకున్నానని తెలిపింది. తన అభిప్రాయాలు, జాకీ అభిప్రాయాలు కలిశాయని... దీంతో ఇద్దరం ఒక్కటయ్యామని... ఆ తర్వాత పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నామని చెప్పింది.

# అట్లీతో అల్లుఅర్జున్ సినిమా?



అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.

# బీడు భూముల్లో ఉద్యాన పంటలు ప్రోత్సహించాలి

**రైతుల పెట్టుబడి తగ్గాలి....**
**తలసరి ఆదాయం పెరగాలి**
**డ్రోన్ టెక్నాలజీ వినియోగం పెరగాలి**
**డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించాలి**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల ప్రతినిధి, మార్చి 28, రిపబ్లిక్ న్యూస్ :-** జిల్లాలో ఖరీఫ్ చివరలో 2 లక్షల ఎకరాల్లో మూడు నెలలు సెనగ పంట సాగుకు మాత్రమే పరిమితమై మిగిలిన కాలాన్ని వృధాగా ఉంచుతున్న బీడు భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో నాణ్యమైన ఉల్లి, మిర్చి, పసుపు పెంపకం కోసం హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వర్క్ షాప్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, మార్క్ ఫెడ్ డిడి హరినాథ్ రెడ్డి, నాబార్డు డిడిఎం సుబ్బారెడ్డి, మహానంది హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా.ముత్యాలనాయుడు, కిషోర్ కుమార్, యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బాలరాజు, ఐటిసి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి వెంకట్ గౌడ్, ఎఫ్పిఓలు, హార్టికల్చర్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో ఖరీఫ్ చివరిలో మూడు నెలలు మాత్రమే 2 లక్షల ఎకరాల్లో సెనగ పంట వేసి తర్వాతి 9 నెలల సమయమంతా బీడు భూములుగా వదిలేస్తున్నారని సంబంధిత భూముల్లో ఉద్యాన పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. సదరు మండలాల జీవన ప్రమాణాల కంటే ఇతర మండలాల తలసరి ఆదాయం ఎక్కువగా వుంటోందన్నారు. దీంతో రైతాంగంతో పాటు జిల్లా అభివృద్ధికి నష్టం వస్తుందని సంబంధిత భూముల్లో ఉద్యాన వాణిజ్య పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 43 శాతం అభివృద్ధి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారానే రంగాల పైనే ఆధారపడి ఉందని కలెక్టర్ తెలిపారు. అలాగే సర్వీసు విభాగం నుండి 39 శాతం, పరిశ్రమల నుండి 18 శాతం అభివృద్ధికిదోహదపడుతున్నాయన్నారు. ప్రధానంగా ఉద్యాన శాఖ నుండి 7వేల కోట్లు,పశు సంవర్ధక శాఖ నుండి మరో 7 వేల కోట్లు, వ్యవసాయ శాఖ నుండి 3 వేల కోట్లు, చేపల పెంపకం ద్వారా వెయ్యి కోట్లు వెరసి మొత్తం 17 వేల కోట్లు జిల్లాకు గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్ గా ఆదాయం వస్తుందని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో 17 వేల కోట్ల నుండి 22 వేల కోట్ల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటూ రైతుల పెట్టుబడి తగ్గించి తలసరి ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఉద్యానవన పంటల పరంగా మామిడి, మిరప, పండ్లు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతున్నాయని... అదే విధంగా పూల మొక్కల పెంపకానికి సంబంధించి 5 వేల ఎకరాల్లో చామంతి, వెయ్యి ఎకరాల్లో మల్లె, ఐదు వందల ఎకరాల్లో గులాబీ పంట వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎకరాకు 26 మెట్రిక్ టన్నుల అరటి దిగుబడి ఉంటే అదే బంచ్ ప్రొటెక్షన్ చేయడం ద్వారా ఎకరాకు 40 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. చిరుధాన్యాలు చక్కగా ప్రాసెసింగ్ చేసి బ్రాండింగ్ ఇవ్వడంతో పాటు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పంటలకు అవసరానికి మించి యూరియా వెయ్యడం వల్ల భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుందన్నారు. ఇందుకోసం డ్రిప్ ద్వారానే రసాయనిక ఎరువులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాయిల్ రేక్లమేషన్ చేయడం ద్వారా భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అవసరాన్ని మించి పంటకు నీరు ఇవ్వడం వల్ల భూమిలో ఉన్న మైక్రో న్యూట్రియెంట్స్ నిల్వ ఉండే అవకాశం ఉండదన్నారు. గతంలో దొరికిన మాదిరిగా కూలీలు దొరకడం లేదని అందుకు డ్రోన్స్ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో 400 హెక్టార్లలో పామ్ఆయిల్ పంట వేయడం జరిగిందని అందుకు రైతులు కూడా పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగిందన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి



వైపరీత్యాల వల్ల జరిగే నష్టాల వల్ల తక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని అందుకు పోస్ట్ హార్వెస్టింగ్ ద్వారా చర్యలు చేసుకోవాలని, అందుకు ఖరీఫ్ లో ఉన్న పంటను నిల్వ చేసుకొని రబీలో అమ్మడం ద్వారా ఎక్కువ శాతం రాబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అందుకు నిల్వ, డ్రయింగ్, కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహానంది ఆలయంలో దేవునికి వాడిన పూల ద్వారా అగరబత్తీలు తయారు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో పండించిన పంటలకు వాల్యూ యాడ్ చేయడం, డ్రిప్ ఇరిగేషన్, పండ్ల తోటల పెంపకం విస్తృతంగా చేపడితే జిల్లా ముందంజలో ఉండే అవకాశం ఉంటుందన్నారు.

జిల్లాలో సుమారుగా 4.5 లక్షల పశు సంపద ఉందని తద్వారా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. భూములను ఖాళీగా ఉంచకుండా పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేయాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల పెంపకాన్ని ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

అంతకుముందు వివిధ యూనివర్సిటీల శాస్త్రవేత్తల పంట పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం మహానంది బనానా ఫార్మర్ సొసైటీ, బొల్లవరం ఫార్మర్ కమిటీ సభ్యులైన హుస్సేన్, అనురాధను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

# 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద
# కట్టుదిట్టమైన పోలీసు భద్రత

**వివిధ పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా**





**నంద్యాల క్రైం, మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. పట్టణ కేంద్రంలోని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయడం జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ చేపట్టడం జరిగింది. పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు, పరీక్షల నిర్వహణ ఆయా స్కూళ్ల సిబ్బంది మినహా ఎవరిని ఆ పరిసర ప్రాంతాల్లోకి రాకుండా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద ఉన్నటువంటి జిరాక్స్ సెంటర్లు తెరవకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్

**ముద్దాయి వద్ద నుండి సెల్ ఫోన్, కడియం ,బైక్ స్వాధీనం**

**ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము**



నంద్యాల క్రైం, మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా పరిధిలోని ఆత్మకూరు పట్టణం నందు మార్కెట్ యార్డ్ దగ్గర గాయుబ్ అను వ్యక్తి ఈనెల 25వ తేదీ రాత్రి బీరువా షాపులో బయట నిద్రిస్తుండగా ముర్తుజావలి, రమణ అనువారు మోటార్ బైక్ పై వెళ్లి అతని నిద్ర లేపి డబ్బులు ఇవ్వమని బెదిరించి మూర్తి జావలి తన చేతికున్న కడియంతో కొట్టి గాయపరిచి అతని వద్ద నుంచి వెయ్యి రూపాయలు విలువ చేసే ఒక సెల్ ఫోను, 50 రూపాయలు తీసుకొన్నగా అతను కేకలు వేయడంతో మోటర్ బైక్ పై పారిపోవడం జరిగింది. అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు బందిపోటు దొంగతనముగా కేసు నమోదు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ సూచనతో ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. రాబడిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం ఉర్దూ స్కూలు వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుంచి మోటార్ బైక్ ను, కడియంను తీసుకొని అరెస్టు చేసి కోర్టుకు పంపడమైనది. ఈ కేసు నందు నారాయణరెడ్డి సిబ్బంది రవి, మదర్, శివరాం, లక్ష్మణ్, వెంకటస్వామి, రంగస్వామి, అమీర్ ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనపరచడం జరిగింది.

# మసీదుపురంలో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

మహానంది, మార్చి 28, (రిపబ్లిక్ న్యూస్): మహానంది మండలంలోని మసీదుపురం గ్రామంలో సీసీ రోడ్లను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు ఈ కార్యక్రమంలో



మండల టిడిపి బాధ్యుడు, కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఎంపీపీ బుడ్డా యశస్విని,మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్ర మౌళీశ్వరరెడ్డి గారు , ఒంటెద్దు ప్రతాప్ రెడ్డి గారు , మండలం లోని అన్ని గ్రామల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది .

# విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి, మార్చి 28, రిపబ్లిక్ న్యూస్ : -** జిల్లాలో విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉగాది ఉత్సవ వేడుకలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ విష్ణు చరణ్, డిఆర్ ఓ రాము నాయక్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తెలుగువారి ప్రతిష్టాత్మక పండుగ అయిన విశ్వావసు నామ ఉగాది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ రోజు పంచాంగ శ్రవణము, కవి సమ్మేళనము, పురస్కారాల ప్రధానము, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్దడంతోపాటు, మామిడి తోరణాలు అరటి బోదెలు, రంగవల్లులు తదితర అలంకారాలను చేపట్టాలన్నారు. పంచాంగ శ్రవణానికి సంబంధించి మంచి కంఠ స్వరం గల పురోహితులను గుర్తించడంతోపాటు పూజకు అవసరమైన వస్తు




సామాగ్రిని సమకూర్చుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మోహన్ ను ఆదేశించారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓ జనార్ధన్ రెడ్డిని ఆదేశించారు. కవి సమ్మేళనం, అష్టావధానం ఆకట్టుకునేలా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు, క్రీడలు, వైద్య, విద్య ఇతర సాంస్కృతిక రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పురస్కార గ్రహీతలను గుర్తించి తీసుకురావాలని యువజన సంక్షేమ అధికారి, డీఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, తదితర అల్పాహార ఏర్పాట్లను చేయాలని డిఎస్ఓ ను సూచించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులతో పాటు త్రాగునీటి సదుపాయం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డిని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం






ఎవరు మిస్ కాకుండా ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులను ఆహ్వానించాలని నంద్యాల రూరల్, అర్బన్ తాసిల్దార్లను ఆదేశించారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మార్చి 28, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఆభరణాల వ్యాపారిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ కొత్త షోరూమును నంద్యాల శ్రీనివాస్ నగర్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు . 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఈ కొత్త షోరూమ్, విభిన్న డిజైన్లు మరియు శైలులతో తయారుచేసిన అద్భుతమైన ఆభరణాల సేకరణలను అందిస్తూ, వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందిస్తుందని . ఈ శుభసందర్భంగా వుగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని ఏప్రిల్ 6వ తేదీ వరకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తుందని , వినియోగదారులు చేసిన ప్రతి కొనుగోలుపై, బంగారం బరువుకు సరిసమానమైన వెండి నాణెం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. భారతదేశంలో తమ ఉనికిని మరింత విస్తరించాలనే మలబార్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రారంభించబడిన ఈ కొత్త షోరూమ్,



తమ ప్రస్థానంలో మరొక ముందడుగును వేసిందన్నారు . నంద్యాలలో ప్రారంభించిన ఈ షోరూమ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మలబార్ బ్రాండ్ యొక్క 18 వ అవుట్లెట్, మరియు ఈ ప్రాంతంలో మలబార్ ఉనికిని మరియు నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందని మంత్రి ఫరూక్ తెలిపారు . అనంతరం వినియోగదారులు కొనుగోలు చేసిన బంగారు ఆభరణాలను మంత్రి ఫరూక్ గారి చేతుల మీదుగా కొనుగోలుదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మేనేజ్మెంట్ అండ్ టీమ్ సభ్యులు, శ్రీ సిరాజ్ పికె , రిటైల్ హెడ్ రెస్ట్ అఫ్ ఇండియా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిఖిల్ చంద్రన్ , ఆంధ్రప్రదేశ్ జోనల్ హెడ్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఫయిజ్ , మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కర్నూల్ షోరూం హెడ్ మాయిజ్ , మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నంద్యాల షోరూం హెడ్ లు మాట్లాడుతూ 13 దేశాలలో 380 పైగా





షోరూములను నిర్వహిస్తూ ప్రపంచం వ్యాప్తంగా విస్తరించి ఉనికితోపాటు విస్తృత శ్రేణి ఆభరణాల సేకరణలతో అసాధరణ నాన్యత అందిస్తుందన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఈ సంవత్సరం మార్చిలో భారత దేశం అంతట 12కొత్త షోరూంలను ప్రారంభించి వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. 22 దేశాలకు చెందిన 22 వేల మంది ఉద్యోగులతో ప్రపంచ వ్యాప్తంగా 15 మిలియన్లకు పైగా సంతృప్తి చెందిన కస్టమర్లకు సేవలందించి మలబార్ బ్రాండ్ గుర్తింపు పొందిందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వినియోగదారులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com